18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

సోమవారం 24 మార్చి 2025 : పేజీలు 8

విజయశేఖర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దంపతులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ శేఖర్ రెడ్డి ఆదివారం ఈ విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక విమానంలో పులివెందుల చేరుకొని పట్టణంలోని అంబకపల్లె రోడ్డులోని సివి సుబ్బారెడ్డి నివాస ప్రాంగణంలో ఉన్న విజయ్ శేఖర్ రెడ్డిపార్థివ దేహానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన సతీమణి వైయస్ భారతి రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలు నివాళులర్పించారు. అంతకు

మిగతా 2పేజీలో

# మార్కెట్ కమిటీల భర్తీకి రెడీ!




కడప బ్యూరో - మేజర్ న్యూస్

రాష్ట్రంలో మార్కెట్ యార్డ్ కమిటీలు, ప్రముఖ ఆలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసింది. పాలకమండళ్ల నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే కసరత్తు పూర్తి చేశారు. టీడీపీ ఎమ్మెల్యేల నుంచి అందిన పేర్లతో పాటు బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా ముఖ్యమంత్రి వద్దకు చేరినట్టు సమాచారం. మార్కెట్ కమిటీల చైర్మన్ తో పాటు 15 మందిని డైరెక్టర్లుగా, దేవాలయ కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్దమైంది. కడప జిల్లాకు సంబంధించి ఎమ్మెల్యేలు ఇప్పటికే జాబితాను సీఎంకు అందజేసినట్లు తెలుస్తోంది. అయితే రిజర్వేషన్ల ప్రకారము పేర్లను ప్రతిపాదించలేదని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల పేర్లను పెద్దగా పరిగణలోకి తీసుకోలేదని సమాచారం. రిజర్వేషన్ ఆధారంగానే ఎంపిక చేస్తామని సీఎం చెబుతుండగా, అసలు రిజర్వేషన్ ఏ ప్రాతిపదికన పరికిణలోకి తీసుకుంటున్నారనేది స్పష్టం కావడం లేదు. దీంతో జిల్లాలోని మార్కెట్ కమిటీల నియామకంపై కొంత గందరగోళం కొనసాగుతోంది.

మిగతా 2పేజీలో

- జాబితాలు సమర్పించిన ఎమ్మెల్యేలు
- కనిపించని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల పేర్లు
- కడపలో మైనారిటీ నేత పేరు తెరపైకి..
- జమ్మలమడుగు, ఎర్రగుంట్లలో టీడీపీ - బీజేపీకి చెరోకటి
- సిద్ధవటం జనసేనకు కేటాయింపు

అకాల వర్షానికి దెబ్బ తిన్న అరటి తోటలను పరిశీలించిన

## పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



**లింగాల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం తాతిరెడ్డి పల్లె, రామాట్లాపల్లె, కొమ్మనుతల తదితర గ్రామాల్లో నిన్న రాత్రి కురిసిన ఆకాల వడగాలుల వర్షానికి దెబ్బ తిన్న అరటి తోటలను లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ విశ్వనాథ రెడ్డి, లింగాల మండల టీడీపీ సీనియర్ నేత దేవిరెడ్డి సంజీవ రెడ్డి, టీడీపి నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించిన పులివెందుల టీడీపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)

మిగతా 2పేజీలో

నాగసానిపల్లె ఎస్టీ కాలనీవాసులను..

## అడ్డుకున్న పోలీసులు

- నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై దౌర్జన్యం
- రోడ్డుపైకి ఈడ్చిపడేసిన పోలీసులు
- రక్షణగా నిలిచి మట్టి తరలింపునకు సహకారం

మిగతా 3పేజీలో



**ఖాజీపేట - మేజర్‌న్యూస్ :** తమ గ్రామ చెరువు నుంచి మట్టిని తరలించవద్దని నిరసన వ్యక్తం చేస్తున్న ఖాజీపేట మండల పరిధిలోని నాగసానిపల్లె ఎస్టీ సుగలి తాండ ప్రజలను పోలీసులు అడ్డుకున్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న వారిని బలవంతంగా రోడ్డుపై ఈడ్చిపడేశారు. తమ పంటలు ఎండిపోతున్నాయని, బోర్లలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని,

అకాల వర్షానికి దెబ్బ తిన్న అరటి తోటలను పరిశీలించిన

# పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి

(మొదటి పేజీ తరువాయి)



రైతులను అన్ని విధాల ఆదుకుంటాం పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందజేస్తాం బీటెక్ రవి అధికారుల నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తామని బీటెక్ రవి హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో లింగాల మండల రైతులు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసిసి బ్యాంకులో అమరవీరుల దినోత్సవం




**కడప, మేజర్‌న్యూస్ :** భారతదేశ స్వాతంత్య్రం, సౌరభామధకారం బ్రిటీష్ పాలన నుండి స్వేచ్ఛ కోసం పోరాడి తన ప్రాణాలను బలిదానం చేయబడిన సర్దార్ భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురుల త్యాగం స్ఫురించుకుంటూ ఆదివారం కడప డిసిసి బ్యాంకు నందు స్పెషల్ క్యాడర్, డిప్యూటి రిజిస్ట్రార్ బి. గురప్ప, ఓఎస్‌డి ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం షహీద్ దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 23, 1931 వ తేదీన లాహోర్ కుట్ర కేసులో భారతదేశ స్వాతంత్య్ర విప్లవవీరులు, భగత్‌సింగ్, శివరాం రాజ్‌గురు, సుఖదేవ్ థపర్‌లను బ్రిటీష్ ప్రభుత్వం లాహోర్ సెంట్రల్ జైలులె ఉరితీసిన రోజు అని, మరణాన్ని భయంలేకుండా ఎదుర్కొన్న వీరి ధైర్యం భారతదేశ చరిత్రలో అమరవీరులుగా చేసిందన్నారు. ఈ విప్లవ వీరుల బలిదానం, వీరు చూపిన సంకల్పం, జాతీయ ఏమగ్రత, అభివృద్ధికోసం నేటి యువత కృషి చేయడానికి ప్రోత్సహిస్తాయి. అమరవీరు దినోత్సవం స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను గౌరవించుకోనేందుకు, దేశభక్తి ఆదర్శాలను వ్యాప్తి చేయడం, యువతరానికి స్ఫూర్తి, చైతన్యం కలిగించడానికి దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమం నందు డిసిసి బ్యాంకు మేనేజర్లు ఆంజనేయులు, నరసయ్య, అశోక్, స్టాఫ్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

విజయశేఖర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దంపతులు

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా ఆయన కుమారుడు దుష్యంత్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మ, వైయస్ మదనమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ తదితరులు ఆయన పార్థీ ఉదయానికి నివాళులర్పించారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజలకు భరోసా



**కడప క్రైమ్ - మేజర్ న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులను ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఆదివారం పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# మార్కెట్ కమిటీల..భర్తీకి రెడీ!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నామినేటెడ్ పోస్టుల కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. అధిష్ఠానం ఇదిగో.. అదిగో అంటూ ఊరడిస్తూనే ఉంది. కడప జిల్లాకు సంబంధించి ఎమ్మెల్యేలు ఇప్పటికే మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థుల జాబితాను సీఎం చంద్రబాబుకు అందజేసినట్లు తెలుస్తోంది. ఈ జాబితా పై ఆయన కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే టీటీడీతో పాటు కీలకమైన కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. రెండు జాబితాలు విడుదల చేసి పలువురు నేతలకు పదవులు కట్టబెట్టింది. ఇవన్నీ రాష్ట్రస్థాయివి కావడంతో కిందిస్థాయి నేతలకు పదవులు దక్కలేదని చెప్పాలి. దీంతో టీడీపీతోపాటు కూటమిలోని జనసేన, బీజేపీ క్యాడర్ లో అసంతృప్తి కనిపిస్తోంది. తాము పార్టీ కోసం పనిచేసిన సరైన గుర్తింపు దక్కలేదని మండల స్థాయి నేతలు మధన పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మార్కెట్ యార్డ్ కమిటీ పోస్టులు, సహకార సొసైటీలు, ఆలయ కమిటీల్లో పాలకమండల్ల భర్తీకి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రిజర్వేషన్ల ఖరారు చేయాలని డిసెంబరు 10నే జిల్లా కలెక్టర్లు, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఆ ప్రక్రియ పూర్తైంది. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం మార్కెట్ యార్డు చైర్మన్, డైరెక్టర్ల నియామకాల్లో ఎస్టీలకు 6 శాతం, ఎస్సీలకు 15 శాతం, బీసీలకు 23 శాతం రిజర్వేషన్ కల్పించాలి. మిగిలిన పదవులు ఓపన్ కేటగిరి (ఓసీ) లోభర్తీ చేయాల్సి ఉంటుంది. మొత్తం స్థానాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ వ్యవసాయ, ఉద్యాన శాఖ, కో-ఆపరేటివ్ శాఖ, మార్కెటింగ్ శాఖ, పంచాయతీ, మున్సిపాలిటీల నుంచి నలుగురు ప్రభుత్వ అధికారులు, ముగ్గురు ట్రేడర్స్, 13 మంది రైతులు కలిపి 20 మంది డైరెక్టర్లు ఉంటారు. అయితే ఈ రిజర్వేషన్ల ప్రభుత్వం ఏ ప్రాతిపదికన తీసుకుంటుందో స్పష్టం చేయలేదు. కడప జిల్లాలో కడప, కమలాపురం, జమ్మలమడుగు, ఎర్రగుంట, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్, పులివెందుల, సింహాద్రిపురం, సిద్దవటం మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఈ మొత్తం 10 మార్కెట్ కమిటీల్లో నామినేటెడ్ కు సంబంధించి మొత్తం 130 మంది డైరెక్టర్లను భర్తీ చేయవచ్చు.

**జాబితాలు సమర్పించిన ఎమ్మెల్యేలు..**

మార్కెట్ యార్డ్ కమిటీ పోస్టులు, సహకార సొసైటీల నియామకాలకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యేల సిఫార్సులకే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా సీఎం చంద్రబాబు ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఎవరిని సూచిస్తే వారికే ఆయా పదవులు కట్టబెట్టనున్నారు. వారి ప్రతిపాదనలే ఫైనల్ అని చెప్పవచ్చు. తద్వారా క్షేత్రస్థాయిల్లో పార్టీ పటిష్టం చేసుకోవచ్చని టీడీపీ అధినేత భావిస్తున్నారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన ప్రతి పాదనలను పరిశీలించి ఖరారు చేసే బాధ్యతను ఇన్చార్జి మంత్రులకు అప్పగించారు. జిల్లాకు సంబంధించి 10 మార్కెట్ కమిటీల్లో ఒకటి అరా తప్ప మిగిలిన కమిటీలకు ఎమ్మెల్యేలు చైర్మన్, వైస్ చైర్మన్లను ఎంపిక చేసి సీఎంకు ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ సిఫార్సుల ఆధారంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించేందుకు సీఎం పూర్తి స్థాయి కసరత్తును మొదలుపెట్టారు. ఏప్రిల్ మొదటి వారంలోగా నియామకాలను పూర్తిచేయాలని సంకల్పించారు. ప్రతి నియోజకవర్గం నుంచి నివేదికలు తెప్పించుకుంటున్న అధిష్ఠానం రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీచేయనుంది. అయితే ఎమ్మెల్యేలు దీనికి ససేమీరా అంటున్నారు. తమకు నియోజకవర్గాల్లో ద్వితీయ స్థాయి నేత లతో ఇబ్బందులు ఎదురవుతాయని వాపోతున్నారు. తాము ప్రతిపాదించిన పేర్లనే ఖరారు చేయాలని కోరుతున్నారు.

**కడప మైనార్టీకి కేటాయింపు..**

కడప మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మైనారిటీ వర్గ నేతను ఎంపిక చేసినట్లు టీడీపీలో ప్రచారం జరుగుతోంది. మొదట కడప మార్కెట్ చైర్మన్‌గా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కడప పట్టణ టీడీపీ నేత పేరు తెరపైకి వచ్చింది. ఆయన పేరు ఖరారయ్య అవకాశం ఉందని ఆపార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. దీంతో సదరు నేత పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే అనూహ్యంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి (వాసు) లు సదరు నేతపై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కడప మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మైనార్టీ నేత పేరు తెరపైకి వచ్చింది. ఆయన పేరునే అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా మిగిలిన మార్కెట్ కమిటీలకు ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన పేర్లలో కూడా ఎస్సీ, బీసీ, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వలేదని తెలుస్తోంది. కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమే బీసీ వర్గానికి చెందిన పేర్లను ప్రతిపాదించినట్లు సమాచారం. ఇక జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుంట్ల, జమ్మలమడుగు మార్కెట్ కమిటీలను టీడీపీ, బీజేపీలు పంచుకునే అవకాశం ఉంది. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ సి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఇరువురు అభ్యర్థుల పేర్లను సిఫార్సు చేసినట్లు సమాచారం. ఇక జనసేనకు జిల్లాలో అవకాశం ఇస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. సిద్దవటం జనసేనకు కేటాయించే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనప్పటికీ త్వరలోనే మార్కెట్ కమిటీ చైర్మన్‌ల నియామకం పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని చెప్పవచ్చు.

# చెన్నూరులో వైభవంగా గంగమ్మ జాతర

## అధిక సంఖ్యలో గంగమ్మను దర్శించుకున్న భక్తులు
## గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు







**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరులో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన నదివీధి గంగమ్మ జాతర ఆదివారం వైభవంగా జరిగింది. వేకువ జామున గంగమ్మ,గౌరమ్మ ప్రతిమలను,డప్పు వాయిద్యాలతో, బాజా భజంత్రీలు,టపాసులు పేలిస్తూ అధిక సంఖ్యల భక్తుల మధ్య కొలహాలంగా ఊరేగింపుగా తీసుకువచ్చి జాతర జరుగు ప్రదేశంలో కొలువు తీర్చారు. కొలువు తీరిన గంగమ్మ, గౌరమ్మ లను దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి కాయ కర్పూరం సమర్పించి జంతు బలులు ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. జాతర నిర్వాహకులు గంగమ్మను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చలువ పందిర్లు వేసి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. గంగమ్మ తల్లికి మొక్కుతే కోరిన కోరికలు తీరుతాయని ప్రజల విశ్వాసం. జాతర జరుగుతున్న ప్రదేశాన్ని కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు పరిశీలించి గంగమ్మను దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు.

# మైదుకూరులో పోషణ్ భీ పఢాయ్ భీ కార్యక్రమం



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషణ్ భీ పఢాయ్ భీ అనే మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 0-6 సంవత్సరాల పిల్లలకు ఏ విధంగా విద్యను, పోషణను అందించాలి. ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను వివరించారు. ఆధర్‌శీల, నవచేతన ద్వారా పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు, కుటుంబం మరియు సమాజం ఏవిధంగా తోడ్పాటు అందించాలి వంటి పలు అంశాల గురించి అంగన్‌వాడి కార్యకర్తలలకు శిక్షణ ఇచ్చారు. ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ శిక్షణను ప్రతి ఒక్కరు అమలు పరచి అంగన్వాడీలను అభ్యాస కేంద్రాలుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెసిలిటేటర్లు ఔసిడిఎస్ సూర్‌వైజర్లు జె. ప్రశాంతి, జె. శ్రీదేవి, కె. ఓబుళమ్మ, అంగవ్వాడి కార్యకర్తలు పాల్గోన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని 4 మసీదులలో పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వకర్త విశ్వనాధ్ రెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. విశ్వనాథ్ రెడ్డి పట్టణంలోని రుఖియా మజీద్ లోఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. నాలుగు మసీదులలో దాదాపు1500 మంది ముస్లిం సోదరులకు విశ్వనాథరెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నిష్టతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షను ఆచరించి అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అన్నారు. ముస్లిం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు మరియు ప్రతిరోజు ఐదుసార్లు ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారన్నారు. ఈ నెలలో అల్లా దైవదూత ద్వారా ఖురాన్ ఆకాశం నుంచి పంపించారని ముస్లిం సోదరుల నమ్మకం అని అన్నారు. ప్రతి మనిషిలోని చెడు, అధర్మం, ద్వేషాలను రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండగ రంజాన్ అని విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ రాళ్లపల్లి రవికుమార్, హబీబ్ భాషా, నాయబ్ రసూల్, ప్రభాకర్ రెడ్డి, నేలటూరి జయరామిరెడ్డి, భూతప్ప, రఘు, ముస్లిం మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగస్వామికి వైవీయూ డాక్టరేట్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగుశాఖ స్కాలర్ మద్దసాని రంగస్వామికి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈయన తెలుగుశాఖ ఆచార్యులు ఎన్ ఈశ్వరరెడ్డి పర్యవేక్షణలో రాయలసీమ ఆధునిక కవిత్వం- అధ్యయనం (1951 నుంచి 1980 వరకు) అనే అంశంపై పరిశోధన చేసి విశ్వవిద్యా లయానికి సమర్పించారు. ఉపకులపతి మార్గదర్శకత్వంలో నియమితు లైన నిపుణుల బృందం రంగస్వామి సమర్పించిన థీసిస్ ను పరిశీలించి డాక్టరేట్‌కు అర్హత ఉందంటూ నిర్ణయిం చారు. ఈ మేరకు వైవీయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావు నోటిఫికేషన్ జారీ చేశారు. స్కాలర్ రంగస్వామి రాసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమ య్యాయి. డాక్టరేట్ అందుకున్న అతన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ప్రధా నాచార్యులు ఎస్.రఘునాథరెడ్డి, కులసచివులు ఆచార్య పుత్తా పద్మ, అధ్యా పకులు, విద్యార్థులు, స్కాలర్లు అభినందించారు.

# శత వసంతంలోనికి ఆర్ఎస్ఎస్



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 99 సంవత్సరములు పూర్తిచేసుకొని శత వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భముగా నగరంలో ఖండ కార్యవాహ యోగానంద రెడ్డి ఆధ్వర్యంలో పథ సంచలన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ని 1925లో విజయదశమి నాడు మొదలు పెట్టారు,ఈ సంస్థ ప్రారంభం నుంచి హిందూత్వం పై ప్రేరణ కలిగించే విధంగా మరియు క్రమశిక్షణ కలిగి ఉండే విధంగా శిక్షణ ఇవ్వడం, భారతీయ హిందూ సమాజాన్ని హిందూ దేశంగా ఏర్పాటు చేయడం. అలాగే ఈ సంస్థ భారతీయ సంస్కృతిని, పౌర సమాజం యొక్క విలువలను సమర్థించే ఆదర్శాలను ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు, అలాగే హిందూ సమాజాన్ని బలోపేతం చేయడానికి హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేస్తుంది. అలాగే ఈ సంస్థ 99 సంవత్సరాల కాలం పూర్తి చేసుకుని వంద సంవత్సరాల కాలంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా యర్రగుంట్లలో మార్కెట్ యార్డు లో సమావేశం నిర్వహించాము. ఈ సమావేశం నిర్వహించే ముందు పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయంసేవక్ ల ఆధ్వర్యంలో పథ సంచలన్ నిర్వహించాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానము కార్యదర్శి భూమిరెడ్డి బాల నాగిరెడ్డి అలాగే ప్రధాన వక్త యస్. మనోహర్ , ప్రాంత సహ సేవా ప్రముఖ్ మరియు స్వయం సేవక్‌లు పాల్గొన్నారు.

# గ్రామంలో బీసీ సంఘ సమావేశం



**యర్రగుంట్ల, మేజర్ న్యూస్:** మండలం వలసపల్లె గ్రామంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసిల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బిసి సామజిక వర్గాల ప్రజలు విద్య, ఉద్యోగ ,ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనుక బాటుకు గురవుతున్నారు అని బిసిల అభివృద్ధికి ప్రభుత్వాలు అనేక సంస్కరణలు చేపడుతున్నామని చెబుతున్న అవి పేపరు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని వాస్తవ రూపం దాల్చడం లేదని వారు విమర్శలు చేసారు, అట్టడుగునున్న బీసీల అభివృద్ధికి ప్రభుత్వాలు గట్టి కార్యాచరణ రూపొందించాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో బిసిలకు ఇచ్చిన వాగ్దానాల పై అలసత్వం పనికి రాదాని తక్షణమే బిసి రక్షణ చట్టం అమలు చెయ్యాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి పెంక్షన్ ఇవ్వాలని భూమి లేని కుటుంబాలకు రెండు ఎకరాలు సాగు భూమి ఇవ్వాలని, ప్రవేటు విద్య సంస్థలలోని సీట్ల లో 50 శాతం రాయితీ కల్పించాలని, ఉద్యోగ అవకాశాలు మెండుగా కల్పించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అట్లూరు కెజిబివి పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను 6 వ తరగతి ప్రవేశానికి మరియు 7,8,9 తరగతులలో మిగిలి ఉన్న సీట్లకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అట్లూరు మండల ఎంఈఓలు విలియం రాజు, ఖాదర్ వలీ లు ఆదివారం పత్రికా ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 22 నుండి ఏప్రిల్ 11 తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని అనాథలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బిపిఎల్ బాలికలు మాత్రమే ఈ ప్రవేశాలకు అర్హులు అని పేర్కొన్నారు ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కు పరిగణించబడతాయని ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు

# అడ్డుకున్న పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)



దుమ్ము ధూళితో అనారోగ్యం బారిన పడుతున్నామని తండా ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ వారి నుంచి సరైన స్పందన లేకపోవడంతో స్వయంగా ప్రజలే మట్టిని తోలుతున్న వాహనాలను అడ్డుకుని రోడ్డుకు అడ్డంగా మట్టి కుప్పం వేశారు. ఐదు రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. దీనిపై మట్టిని తరలిస్తున్న కాంట్రాక్టర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పరిస్థితి వివాదాస్పదంగా మారింది. బాధిత ప్రజలను పిలిపించి సమస్యను తెలుసుకోవలసిన పోలీసులు ఆదివారం పెద్ద ఎత్తున గ్రామానికి చేరుకుని వారిపై దౌర్జన్యానికి దిగారు. నిరసన వ్యక్తం చేస్తున్న వారిని రోడ్డుపై నుంచి బలవంతంగా ఈడ్చిపడేశారు. ఈ సందర్భంగా పోలీసులకు బాధితులకు మధ్య తోపులాట జరిగింది. భారీ వాహనాలతో మట్టిని తొవ్వేందుకు పోలీస్ బలగాలు అండగా నిలిచాయి. చెరువులో మట్టి తరలించేందుకు ఎవరు అడ్డు చెప్పకూడదంటూ.. బెదిరింపులకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లకు పోలీసులు వత్తాసు పలుకుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నా ఇలా తమపై దౌర్జన్యానికి దిగడం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్తామని వారు స్పష్టం చేశారు. నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా మట్టిని తవ్వుతున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా తమపైనే పోలీసుల దౌర్జన్యాన్ని దిగడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటలు ఎండిపోతున్నా ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని, తమ పంటలను, బోర్లను కాపాడాలని వారు కోరుతున్నారు. లేకుంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని

## ప్రకటన

**శ్రీ చెన్నకేశవ సంజీవరాయ & భీమ లింగేశ్వర స్వామి దేవస్థానం**

**వెల్లాల గ్రామం, రాజుపాళెం మండలం, కడప జిల్లా.**

శ్రీ చెన్నకేశవ సంజీవరాయ, భీమలింగేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు 08,05,2025 నుండి 16,05,2025 వరకు జరుగును. బ్రహ్మోత్సవాలకు గాను ఈ క్రింద కనబరిచిన పనులు చేయుటకు కొటేషన్లు కొరడమైనది.

1. 6000 పాంప్లెట్స్, 24 పేజీలతో 1500 బుక్‌లెట్లు, బుక్‌లెట్ల, కవర్లు 1500 వాల్ పోస్టర్లు 1000 బ్యాడ్జీలు (మూడు రిబ్బన్లు)100 సేవకుల బ్యాడ్జీలు 100
2. పూలు సప్లై చేయుటకుగాను రోజుకు 20 దండలు, గజమాల2,6 తోమాలు, గుత్తి దండలు 8,100 మూరల పూలు1కేజి విడిపూలు(9 రోజులకు 9 కేజీలు) గరుడ సేవకు గజమాల2, తోమాల4, చిట్టి రోజా8, పూల గుత్తులు 30, బంతిపూల దండలు 4, రోజా దండలు 2, రథోత్సవం రోజు గజమాల2, తోమాల4, పూల గుత్తులు30, రోజా దండలు5.
3. లైటింగ్ డెకరేషన్ గాను ఎల్ఈడి సీరియల్ లైటింగ్ లైటింగ్ సెట్లు 600, ట్యూబ్ లైట్స్100, ఎల్ఈడి ఫోకస్ లైట్స్100 ఫోకస్ లైట్స్ కలర్స్10,12×10 ఎల్ఈడి లైట్ల వివిధ దేవతామూర్తుల డిస్ప్లే బోర్డు10, జనరేటర్లు25కెవి ఒకటి, 5కెవి ఒకటి, 3 కెవి ఒకటి, మైక్ సెట్ (పెద్దవి) 2
4. చలువ పందిర్లు పొడవు 25×20 వెడల్పు, పొడవు150×20 వెడల్పు, 200×18 వెడల్పు, పొడవు 80×15 వెడల్పు,2, గుడారాలు 30×30,14 సామియానాలు 15×30 స్టేజి40×20
5. సున్నం పుతలు25కేజి బ్యాగు 30, బ్లూ పౌడర్15 కేజిలు, గమ్ము 30 కేజిలు
6. అన్నదానం రథోత్సవం రోజున అన్నదానం చేయుటకు సుమారు 1250 మందికి చిత్రాన్నం, అన్నము, మాడికాయ పప్పు, వంకాయ కూర, వడియాలు, పచ్చడి, రసం, పొడి కూర, పెరుగు, పాయసం,

పై పనులు చేయుటకు గాను 5 రోజుల లోపు అనగా 31-03-2025 లోపల కొటేషన్లు ఇవ్వవలసిందిగా కోరడమైనది.

ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయం నందు సంప్రదించవలెను

తేదీ : 24-03-2025.

**కార్య నిర్వహణాధికారి, శ్రీ చెన్నకేశవ సంజీవరాయ& భీమ లింగేశ్వర స్వామి దేవస్థానం వెల్లాల**

## సీతారాముల ప్రతిష్ట గ్రామోత్సవంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ సలహాదారులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామంలో శ్రీ రామాలయ ప్రతిష్ట జరిగి 45 రోజుల అనంతరం జరిగిన గ్రామోత్సవం లో మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.అనంతరం నాగార్జున రెడ్డి మాట్లాడుతూ కవలకుంట్ల గ్రామంలో విగ్రహ ప్రతిష్ట అనంతరం జరిగిన గ్రామోత్సవం ప్రతి ఒక్కరూ బంధుమిత్రులతో పండుగ వాతావరణం లో జరుపుకోవడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా సీతారాముల వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది అన్నారు. తర్వాత గ్రామంలోని నాయకుల అభిమానుల ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ఎంపిటిసి వెంకటేశ్వర్లు. సీతా రాంరెడ్డి. బాబు. జెకె. ఓబయ్య. వెంకటేశ్వర్లు మాజీ విద్యా కమిటీ చైర్మన్. వీరయ్య. వెంకటసుబ్బయ్య. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ పాయింట్‌లో అగ్నిప్రమాదం



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** పట్టణం ముద్దనూరు రోడ్డులో గల ఒక సెల్ పాయింట్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే పట్టణంలోని బహదూర్ భాషా అనే వ్యక్తి కి సంబంధించిన మొబైల్ అంగడి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది, ఈ సంఘటనలో అంగడిలో ఉన్న కంప్యూటర్, మొబైల్ కి సంబంధించిన పరికరాలు తో పాటు దాదాపు 10 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినది, అంగడిలో ఉన్న మొబైల్ సామాగ్రి పూర్తిగా ఖాళీ బూడిదైనది, విషయం తెలుసుకున్న జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాధితునికి భరోసా కల్పించారు, మాజీ ఎమ్మెల్యే వెంట జెడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య 20వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ అలీ, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన గ్రామదేవత గంగమ్మ దేవర

### పెద్ద ఎత్తున బోనాలు సమర్పించిన మహిళలు



**వల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామ దేవత గంగమ్మ దేవర ఉత్సవంలో తప్పెట్ల, కొప్పోలు, లింగాయపల్లి, పైడి కాలువ, సి కొత్తపల్లి, చెరువుకిందపల్లి, గ్రామాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఉదయం నుండే గ్రామ దేవత గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి తప్పెట్లలో ఉత్సవంగా అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు, కోరిన కోరికలు తీర్చు గంగమ్మ తల్లి అంటూ శరణుకోరారు. అమ్మవారికి మొక్కుబడులు తీర్చారు, దేవర సందర్భంగా బంధుమిత్రులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ ఉత్సవంలో పాలు పంచుకున్నారు, ఎటు చూసినా జనాలతో దేవర జనసంద్రమైంది దేవర సందర్భంగా ఆ రెండు గ్రామాల్లో కమలాపురం సిఐ రోషన్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## యునెస్కో తాత్కాలిక జాబితాలో గండికోట



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** త్వరలో మన ప్రతిష్ఠాత్మక గండికోట పర్యాటక ప్రాంతాన్ని యునెస్కో తాత్కాలిక జాబితాలో చేర్చే అవకాశం ఉందని, నెల రోజుల్లో దీనికి సంబంధించిన సమాచారం వచ్చే అవకాశం ఉందని ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఈ పదవికి ఎన్నికైన తర్వాత తొలిసారిగా కడపకు విచ్చేశారు. ఈ సందర్బంగా విలేకరులతో మాట్లా డుతూ యునెస్కో జాబితాలో గండికోటను చేర్చేందుకు మరికొన్ని చర్యలు చేపట్టాల్సి ఉందని, వాటిని పూర్తి చేసేందుకు ఢిల్లీలోని ఇంటాక్ కేంద్ర కార్యాలయం ద్వారా ప్రయత్ని స్తున్నామని తెలిపారు. ఇదే గనుక జరిగితే ఆ తర్వాత కొద్దికాలానికి తుది జాబితాలో చోటు దక్కే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా పాత కలెక్టరేట్‌ను ఆధునికంగా అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దడం, ఎర్రగుడిపాడులోని రెండవ తెలుగుశాసనానికి రక్షణ కల్పించడం ప్రధాన కర్తవ్యాలుగా పనిచేయనున్నట్లు తెలిపారు. తొలి తెలుగు శాసనాన్ని రక్షించడం తనకు వారసత్వ సంస్థ ప్రతినిధిగా ఎంతో తృప్తి ఇచ్చిందని, తాను పదవిలో ఉన్నన్ని రోజులు అలాంటి అద్భుతమైన, అరుదైన వారసత్వ కట్టడాలను రక్షించేందుకు కృషి చేస్తానన్నారు. చిన్నపరెడ్డి ఎన్నికై జిల్లాకు వచ్చిన సందర్భంగా సభ్యులు కార్ ర్యాలీ నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఇంటాక్ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్‌కడప అన్నమయ్య, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో పాల్గొన్న పుత్తా కుటుంబ సభ్యులు




**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం మండలం పరిధిలోని కోగటం గ్రామంలో జరుగుతున్న గంగమ్మ జాతరకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను అరెస్టు చేయాలి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం, దుబచర్ల గ్రామం గాంధీ కాలనీలో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఎన్.డి అజయ్ ప్రసన్న,ఆ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ వై రమేష్ బాబులు డిమాండ్ చేశారు ఆదివారం వారు తమ కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడారు.ఇటీవల ఇలాంటి దుశ్చర్యలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అంబేద్కర్ ను అవమానించిన వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలని డిమాండ్ చేశారు. పునరావృతం కాకుండా చూడాలని కోరారు

## జొన్న రొట్టె భలే మస్ట్... పల్లెలు ..పట్టణాలలో డిమాండ్ ఎక్కువే..!!

### పాత రోజులు పునరావృతం – పట్టణాలలో కొనుగోలు చేసి తింటున్న వైనం
### సర్వరోగ నివారిణిగా పనిచేస్తున్న జొన్న రొట్టె – హొటల్లో విక్రయాలు చేస్తున్న పరిస్థితి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:**పూర్వికులు ఎక్కువమంది జొన్న రొట్టె తినేవాళ్లు... అందుకే వాళ్ళు వయస్సు పైపడ్డ ఆరోగ్యంగా ఉండే వాళ్ళు... గతంలో పేదలు ఎక్కువగా జొన్న రొట్టెలు తినే వారని ప్రచారం ఉండేది.. నేడు పేదలు కాదు ధనికులు కూడా జొన్న రొట్టెలు తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతున్నారు. జొన్న రొట్టెలు సర్వరోగ నివారిణి లాగ పని చేస్తుడంతో పల్లెల్లో పాటు పట్టణ ప్రాంతాలలో రొట్టెలు విక్రయాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. గతంలో రొట్టెలు అంటే మూతి ముడుచుకునే వాళ్ళు, నేడు ఆరోగ్య విషయంలో జొన్న రొట్టె తినేందుకు ఇష్టపడుతున్నారు. ఇంట్లో రొట్టెలు చేయడం రాకపోయినా కష్టపడి నేర్చుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. కొందరైతే రోడ్ల పక్కనే అప్పటికప్పుడు వేడిగా తయారు చేసి ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. మొత్తం మీద నేడు జొన్న రొట్టెలు వినియోగం ఒక్కసారిగా పెరిగిపోయింది. మెజార్టీ హొటల్స్ లో జొన్న రొట్టె స్పెషల్‌గా మారిపోయింది. వయసుతో సంబంధం లేకుండా చాలామంది అనారోగ్యాల పాలవుతున్నారు. చాలామంది డయాబెటిస్ ఫాలవుతున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా పోయింది. గతంలో వయసు పైబడిన వారిలో కొందరికి మాత్రమే డయాబెటిస్ సోకేది. నేడు అలాంటి పరిస్థితులు లేవు. చిన్నపిల్లలు కూడా ఇబ్బంది పడుతున్నారు. సుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉండేందుకు తినే ఆహారంలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. షుగర్ లెవెల్స్ కంట్రోల్ లో ఉండాలంటే మెజార్టీ ప్రజలు జొన్న రొట్టెలు తినేందుకు ఇష్టపడుతున్నారు. చాలామంది రోజుకు మూడు పూటలా జొన్న రొట్టెలు తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు అంటే దాని విలువ ఇట్టే తెలిసిపోతుంది. పూర్వికులు తప్పనిసరిగా జొన్న రొట్టెలు తినే వాళ్ళు. అప్పట్లో అన్నం తినే వారి సంఖ్య చాలా తక్కువ. పేదరికం నేపథ్యంలో జొన్న రొట్టెలు తిననే పరిస్థితి. నేడు పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. పేదలను మొదలుకొని ధనవంతులు కూడా జొన్న రొట్టెలు తినడానికి ఇష్టపడుతున్నారు. పేదల ఆహారంగా పేరున్న జొన్న రొట్టెలు నేడు ధనికులు కూడా తింటున్నారు అంటే దాని డిమాండ్ ఎంతుందో తెలిసిపోతుంది జొన్నల్లో రెండు రకాలు వీటిలో తెల్ల జొన్నలు,పచ్చ జొన్నలు, ఇందులో పచ్చ జొన్నల రొట్టెలు తినేందుకు మెజార్టీ ప్రజలు ఇష్టపడుతున్నారు. డయాబెటిస్ సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. అది కంట్రోల్ లో ఉండాలంటే భోజనం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. రోజుకు తప్పనిసరిగా రెండు పూటల జొన్న రొట్టెలు తినేందుకు మొగ్గుచూపుతున్నారు. జొన్న రొట్టెలు సర్వరోగ నివారిణిలాగా పనిచేస్తున్నాయి. డయాబెటిస్ ని కంట్రోల్ లో పెట్టడం మొదలుకొని బరువు తగ్గడం, పోషకాలు అధికంగా లభించేందుకు దోహదపడుతున్నాయి. అందుకే రోజురోజుకు జొన్న రొట్టెలు విక్రయాలు పెరిగిపోతున్నాయి. రొట్టెల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉండడంతో మెజార్టీ ప్రజలు వీటిని తినేందుకు ఇష్టపడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా చాలామంది బరువు పెరిగిపోతున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు బరువు పెరిగిపోతున్నారు. ఎక్కువ సమయంలో కూర్చున్న కూర్చుని పని చేస్తున్నాడంతో బరువు పెరిగిపోతున్నారు. పెరిగిన బరువును తగ్గించుకునేందుకు జొన్న రొట్టెలు తింటున్నారు. జొన్న రొట్టెలకు డిమాండ్ పెరుగు తినడంతో పల్లెలో పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలలో రొట్టెలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా శివారు ప్రాంతాలలో రోడ్ల పక్కన బండ్లపై రొట్టెలు తయారు చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోయింది. వేడివేడిగా రొట్టెలు చేసి ఎకరాలు చేస్తున్నారు. ఒక్కటి రూ.20 చొప్పున విక్రయాలు చేస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో చాలా మందికి రొట్టెలు తయారు చేయడం రాదు. కొందరైతే గ్రామాలలో జొన్న రొట్టెలు తయారు చేయించుకుని తెచ్చుకొని తింటున్నారు. నాన్ వెజ్ ఉన్న రోజు తప్పనిసరిగా జొన్న రొట్టెలు తినేందుకు ఇష్టపడుతున్నారు. పెళ్లిళ్లు విందుల్లో కూడా జొన్న రొట్టెలు పెడుతున్నారంటే దాని డిమాండ్ ఎంత ఉందో ఇట్లే తెలిసిపోతుంది.

# భవిత కేంద్ర ఐఈఆర్టి యశోదకు సేవా రత్న అవార్డు

వేంపల్లె, మేజర్ న్యూస్ : వేంపల్లి భవిత కేంద్ర దివ్యాంగులకు చేస్తున్న సేవలు 20 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా కేసీ పుల్లయ్య ఫౌండేషన్ వారు కోటపాటి యశోదని సేవారత్న అవార్డుతో సత్కరించడం జరిగింది. ప్రొద్దుటూరులో కేసీ పుల్లయ్య త్రయోదశి కార్యక్రమంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తమిళనాడుకు చెందిన అర్మెల్ల్ వల్లి కి కళారత్న , ఆంధ్రప్రదేశ్ కి చెందిన వాసిరెడ్డి వంశీకృష్ణ కి హరితరత్న, తెలంగాణ ప్రభాకర్ రెడ్డి కి విద్యారత్న, రాయలసీమ కు చెందిన కోటపాటి యశోదకి సేవారత్న, వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని గుర్తించి వారిని కేసి పుల్లయ్య ఫౌండేషన్ వారు సత్కరించడం అభినందనీయ మని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అన్నారు. కెసి పుల్లయ్య ఫౌండేషన్ కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇందులో భాగంగా రాయలసీమకు వేంపల్లి మండలంలో భవితా కేంద్రంలో ఐఇఆర్టి కోటపాటి యశోదకు సేవా రత్న పురస్కారం అందివ్వడం జరిగింది. వీరి సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని గత ఎన్నో సంవత్సరాలు గా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను సేవా రత్న అవార్డు తో ఇచ్చి గౌరవించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,



టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు టంగుటూరి మారుతి ప్రసాద్, తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, కెసిపి ఫౌండేషన్ కార్యదర్శి కే. అనిల్ కుమార్, సీఈవో చల్లా సుధా, కెసి పుల్లయ్య ఫౌండేషన్ ప్రతినిధులు కృష్ణవేణమ్మ పాల్గొన్నారు. సేవారత్న అవార్డుతో సత్కరించినందుకు జిల్లా సమన్వయకర్త రమణమూర్తి, ఎంఈఓ జాఫర్ సాదిక్, స్టాలిన్ఐజాక్ సిబ్బంది తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు .

# పంటలకు గిట్టుబాటు ధరను ప్రకటించండి

## మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ రైతులను ఆదుకోవడంలో వైకాపా, టిడిపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం పోరుమామిల్లలో మీడి యా సమావేశంలో మాట్లాడుతూ రైతులు అష్ట కష్టాలు పడి పండించిన ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. కంది,సెనగ, జొన్న, పెసర, మినుము, మిరప, తదితర పంటలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా లభించ లేదని దుయ్యబట్టారు..ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవలేదు. ఒకవేళ తెరచినా పేరుకు మాత్రమే అన్నట్లు ఉన్నాయన్నారు.అన్నదాత సుఖీ భవ పథకం అన్నదాత దుఃఖీ భవ పథకం గా తయారయింది అని అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. 2025-26 లో రు 10706 కోట్లు కావలసి వుండగా రు 6300 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరిచి మద్దతు ధరకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని,ఆన్నదాత సుఖీ భవ పథకం క్రింద పెండింగ్ బకాయిలతో కలిపి ప్రతి రైతు ఖాతాలో రు 40000 లు జమ చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిసిసి. మెంబర్ డాక్టర్ అన్వర్, భాషా, బాలరామి రెడ్డి,ముజాహిద్, అసిఫ్, షాహిల్, అమర్, ఉత్తన్న, రాజు, రమణ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి సౌందర్యానికి నెలవు శేషాచలం కొండలు

## ప్రముఖ పాత్రికేయులురాఘవ శర్మ




పెండ్లిమర్రి మేజర్ న్యూస్ జలపాతాలు, లోయలు, కొండలు, వివిధ రకాల వృక్షాలు, జంతువులతో కూడుకున్న శేషాచలం కొండలు ప్రకృతి సౌందర్యానికి నెలవని తిరుపతికి చెందిన ప్రముఖ పాత్రికేయులు ఎ.రాఘవ శర్మ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 142వ సదస్సు నిర్వహింపబడిరది. ఈ కార్యక్రమంలో 'తిరుమల దృశ్యకావ్యం – పర్యాటక విశేషాలు' అనే అంశంపై ప్రముఖ పాత్రికేయులు ఎ.రాఘవ శర్మ ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో 30 ఏళ్ళ పర్వతారోహణ అనుభవాలను సభకు వివరించారు. అడవి తల్లి లాంటిదని, తరతమ భేదాలు లేనిద్కె జీవ వైవిధ్యంతో ఉంటూ మానవ సమాజానికి ఎంతో గొప్ప సందేశాన్ని అందిస్తోందన్నారు. అలసిన మనసులకు ప్రకృతి సేదతీర్చే తల్లి ఒడి అన్నారు. శేషాచలం కొండలు సుమారు 800 చ.కి.మీ. వ్యాపించి ఉన్నాయన్నారు. శేషాచలం కొండల్లోని రామకృష్ణ తీర్థం, తుంబురు తీర్థం, కుమార ధార, చక్ర తీర్థం, శేష తీర్థం, గుంజన జలపాతం, విష్ణు గుండం, నారాయణ తీర్థం, దశావతార తీర్థం, మార్కండేయ తీర్థం లాంటి అందమైన, ఆహ్లాదకరమైన ప్రదేశాలకు వెళ్ళే మార్గాన్ని తెలుపుతూ అక్కడి విశేషాలను వివరించారు. ప్రత్యేకించి గుంజన జలపాతం నీటి ధార చేసే సవ్వడి లయబద్ధంగా ఉంటూ మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంద న్నారు. పర్వతారోహణ సమయంలో ఎదుర్కో వలసిన ఆపదలను, తీసుకోవలసిన జాగ్రత్తలను స్వానుభ వంతో తెలిపారు. ప్రకృతి నుండి మనిషి నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని, ప్రకృతిని కాపాడుకుంటే మనిషి మనుగడ మరింత అందంగా, ఆరోగ్యకరంగా కొనసాగుతుం దన్నారు. ఆయన అనుభవాల్లో భాగంగా తిరుమలకు ఒకప్పుడు 7 మార్గాలు ఉండేవని, కాలక్రమంలో అడవి విస్తరించి కొన్ని, వాడక పోవడంతో కొన్ని కనుమరుగైపోయాయన్నారు. కార్యక్రమ ప్రారంభంలో వక్త ఎ.రాఘవ శర్మను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా. చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది కలసి పూలమొక్కను బహూక రించారు. కార్యక్రమంలో కొత్తపల్లె రామాంజ నేయులు, రాజారెడ్డి, భూపతి రాయల్, కరీముల్లా, జానమద్ది నాగరాజు, రమణమూర్తి, రమేశ్, విజయకుమార్, శాంతారామ్, కె.వి.రమణారెడ్డి, శ్యామ సుందర్ రెడ్డి, రామమోహన్ రెడ్డి, చంద్రారెడ్డి, గంగయ్య, గురివిరెడ్డి, పల్లె విజయ్, శ్రీనివాసులు, సాయికుమార్‌ల్గొన్నారు.

# చవ్వా విజయ శేఖర్ రెడ్డి నేత్రదానం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం, చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ కి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త చవ్వా విజయ శేఖర్ రెడ్డి (69 సంవత్సరాలు) మరణించడం తో ఆయన భార్య సునీత, కుమారుడు దుష్యంత్ రెడ్డి, కుమార్తె మధులిక, చెల్లెలు ప్రమీలమ్మ, బావ వైయస్ మనోహర్ రెడ్డి,వదిన సులోచనమ్మ లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడంతో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని స్వగృహం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతూ ఈ లోకాన్ని చూడలేని అంధుల చూపు ఇచ్చే బృహత్కార్యక్రమాన్ని ప్రతి ప్రోత్సహించేందుకు కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు, బంధువులు ఎవరు మరణించిన నేత్రదానం కోసం 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



# పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ



వేంపల్లె, మేజర్ న్యూస్ గత నాలుగు సంవత్సరముల నుండి తెలుగుదేశం పార్టీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ ఆఫీస్ యందు వేంపల్లి పంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది కి దాదాపు 70 మంది మహిళలు, పురుషులకు రంజాన్ మాసం సందర్భంగా వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. షబ్బీర్ మాట్లాడుతూ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకి అరకొర జీతాలతో జీవిస్తున్నటువంటి వీరికి ప్రతి ఒక్కరూ ఏదో ఒక రకంగా వారిని ఆదుకుంటే వారి జీవితాలు కూడా బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ షరీఫ్, గోటూరు నాగభూషణం, భాస్కర్, వెంకటేష్, టిడిపి యూత్ సోహెల్ హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి



సింహాద్రిపురం మేజర్ న్యూమండలపులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గుడురులో బీటెక్ రవి కి తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అంకాలమ్మ తల్లి దేవస్థానంలో బిటెక్ రవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గుడురు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు వెలుగోటి బాబు రెడ్డి అతని అనుచర వర్గం అంత తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారికి బీటెక్ రవి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార నిర్వహణ

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం పిజిఆర్ఎస్ హాలులో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా సభాభవన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని, ఆ రహదారి కొత్తగా నిర్మించబడుతున్న కారణంగా, ఈ సోమవారం పి.జి.ఆర్.ఎస్ హాలులో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఆర్ఐఎం సి 2024 ఎంట్రన్స్ పరీక్షలో జిల్లా విద్యార్థి ఎంపిక




బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ సౌత్ జోన్ పరిధిలో వున్న తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల నందు నిర్వహించిన రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీ (ఆర్ఐ ఎంసి) 2024లో ఆరు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు నిర్వహిం చిన ఎంట్రన్స్ పరీక్షలో కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం, బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు ముంపుప్రాంతమైన, కొత్త ఓబులరాజు పల్లె గ్రామానికి చెందిన శ్రీయపు రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మి దంపతుల కుమార్తె సరయురెడ్డి అనే 7వ తరగతి చదువుకునే తమ కూతురు ఎంపికైనట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు. హైదరాబాదులోని వైయాసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఏడో తరగతి చదువుకుంటూ కోరుకొండ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకుంటూ సౌత్ జోన్ 2024 ఎంట్రన్స్ పరీక్షలో ఏకైక విద్యార్థి ఎంపిక కావడం వర్తించదగ్గ విషయమని మండలవాసులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు క్రీడారంగంలో ముందు ఉండాలి



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలోని స్థానిక ఏవిఆర్ స్కూల్ ఆవరణంలో స్పోర్ట్స్ క్లబ్ వారి వాకో ఇంటర్ డిస్ట్రిక్ట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మున్సిపల్ మాజి అధ్యక్షులు డాక్టర్ కొంకుల రాంబాబు వాకో సంస్థ ప్రెసిడెంట్ ఎస్.కె వసీమ్, సెక్రటరీ జె వెంకట సుబ్బయ్య, పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థినీలు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని అన్నారు, క్రీడారంగంలో కిక్‌బాక్సింగ్ అనేది అనేక సాంప్రదాయ పోరాట క్రీడలు మరియు యుద్ధ కళల ఆధారంగా సృష్టించబడిన ఆధునిక కాంటాక్ట్ ఫైటింగ్ క్రీడ. కిక్‌బాక్సింగ్ అనేది అనేక తూర్పు యుద్ధ కళలకు ఒక ప్రత్యేకమైన పాశ్చాత్య ప్రతిస్పందన. కిక్‌బాక్సర్ ఆకాంక్షలను బట్టి దీనిని పోటీ లేదా వినోద స్థాయిలో అభ్యసించవచ్చు, కానీ ఖచ్చితంగా ఇది మీ మొత్తం ఆరోగ్యం, బలం ఓర్పును మెరుగుపరచడానికి రూపొందించబడిన క్రీడ అని అన్నారు రేపు నెల కల్లూరులో జరగబోయే ఐదు ఆరు తారీకులలో జాతీయస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది.

# భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ గ్రూపు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



జమ్మలమడుగు (ప్రొద్దుటూరు)మేజర్ న్యూస్: భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పొద్దుటూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలోని రక్త నిధి కేంద్రం నందు భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వ్యక్తులను చంపటం,అరెస్టు చేసి హింసించడం సులభమైనప్పటికీ సిద్ధాంతాలను సమాధి చేయలేరు. తన మరణం వల్ల యువత ప్రేరేపితులై తెల్ల దొరలపై తిరగబడతారని భావించిన అతను భారత స్వాతంత్రోద్యమ కొనసాగింపుకు సహాయపడేలా వేలాది మంది యువకుల్లో స్ఫూర్తి నింపి, భారత దేశంలో ఉన్న బ్రిటిష్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఆందోళనలు వెలువెత్తేలా చేశారు. అలాంటి వారిని స్మరించు కుంటూ ఈ రక్త నిధి శిబిరాన్ని నిర్వహించడం దానికి యువకులు ,ప్రజల నుండి విశేషా ఆదరణ రావడం సంతోషంగా ఉందని, ఆపదలో రక్తం అవసరం ఉన్నవాళ్లను ఏ సమయంలో నైనా చరవాణిలో తెలిపిన అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఈ కార్యక్రమ నిర్వహకుడు డేవిడ్ రాజ్ తెలిపారు.అనంతరం రక్తదానం చేసిన దాతలకు పండ్ల రసాలు ఇచ్చి ప్రయాణ సౌకర్యం కొరకు తగిన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, నాయుతుల్లా, రక్తదాతలతో పాటు రక్త నిధి సిబ్బంది సహాయ సహకారాలు అందించి తమకు ఎంతో చేయుత నందించారని వారు తెలిపారు.

# మొక్కలు నాటడం అభినందనీయం..!

### ఆర్టీసీ డిఎం నిరంజన్, ఎక్సేంజ్ సి.ఐ బి.సీతారామిరెడ్డి




బద్వేల్ మేజర్ న్యూస్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఆదివారం మొక్కలు నాటడం అభినందనీయం అని ఆర్టీసీ డిఎం నిరంజన్ ఎక్సేంజ్ సి.ఐ బి.సీతారామిరెడ్డి పేర్కొన్నారు. విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు,సుక్ దేవ్ 94వ వర్ధంతి ని పురస్కరించుకొని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణమునందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీసీ బద్వేలు డిపో మేనేజర్ ఆర్.చైతన్య నిరంజన్, బద్వేల్ ఎక్స్చేంజ్ సి.ఐ బి.సీతా రామిరెడ్డి, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు మాదన విజయ్ కుమార్ పాల్గొని బస్టాండు ఇన్ గేటు వద్ద గల భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరంఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బ్రిటిష్ సామ్రాజవాదుల నుండి మాతృభూమి విముక్తి కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను తృణపాయంగా అర్పించారని, వారిలో అగ్రగన్యులు కామ్రేడ్ భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్ లని 1931 మార్చి 23న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వీరి ముగ్గురిని క్రూరంగా ఉరితీసారన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నాడు ప్రవేశపెట్టిన మేఖలా విద్యా విధానమే నేటికీ కొనసాగు తుందన్నారు.రానున్న కాలంలో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.ఎస్. నాయక్, ఆర్టీసీ కంట్రోలర్ యస్.వి. సుబ్బయ్య, ఆర్టీసీ సిబ్బంది ఇరుపోతు శ్రీనివాస వర్మ,బాల చెన్నారెడ్డి, ఎక్స్చేంజ్ సిబ్బంది గురయ్య, నారాయణరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, జిల్లా మహిళా కన్వీనర్ సి.గురుదేవి పట్టణ అధ్యక్ష –కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్ భాష, రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ నాయకులు నాగార్జున, గురయ్య, యువరాజు, ఫయాజ్, నరసింహ,వెంకట్, ఇంద్ర, ప్రసాద్ రెడ్డి, రాజేష్, రామకృష్ణ, నాగేంద్ర, ఐద్వా మహిళా నాయకురాలు అనంతమ్మ పాల్గొన్నారు.

# మహిళల ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

### కమిటీ నిర్వాహకులు

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన మహిళల ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైనట్లు కార్యక్రమం నిర్వాహకులు ల్యాబ్ రామ్మోహన్ రెడ్డి తుపాకుల శ్రీనివాసులు తెలియజేశారు. సుమారు 600 మంది మహిళలు అన్ని రకాల జబ్బులకు ముఖ్యంగా గర్భాశయం పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అలాగే అన్ని రకాల పరీక్షల రిపోర్టులను వారి వారి వాట్సాప్ నంబర్లకు పంపిస్తామని తెలియజేశారు. బైరెడ్డి సూర్యనారాయణ రెడ్డి సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో కొండా ప్రతీక్ స్పాన్సర్ గా ఉచిత పరీక్షలు, ఉచిత మందులు, ఉచిత వైద్య సలహాలు నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. డాక్టర్ల బృందం తో పాటు శ్రీ దుర్గా వాణి మహిళా సేవా సమితి సభ్యులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, ఏకల అభియాన్ సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది.

# వద్దిరాల సిఎస్ఐ చర్చిలో (హార్వెస్టింగ్ ఫెస్టివల్) పంట కోత పండుగ

**జమ్మలమడుగు (మైలవరం) మేజర్‌న్యూస్:** మైలవరం మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలోనీ చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సి ఎస్ ఐ) చర్చి నందు ఆదివారం పంట కోతకాల పండుగ పాస్టర్ రెవరెండ్ సాంసన్ బాబు ఆధ్వర్యంలో హార్వెస్టింగ్ ఫెస్టివల్ జరిగినది. ఆయన మాట్లాడుతూ నీవు పొలములలో విత్తిన నీ వ్యవసాయంల తొలిపంట యొక్క కోత పండుగను పొలములో నుండి నీ వ్యవసాయ ఫలములను నీవు కూర్చుకొనిన తర్వాత సంవత్సరాంతం ముందు ఫల సంగ్రహపు పండుగను ఆచరించవలెను. అని నిర్గమకాండం 23వ అధ్యాయం 16వ దేవుని బైబిల్ నందు పరిశుద్ధ వాక్యం బోధించెను. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకమనీ కీర్తనలు 13 :1,2, వచనాల ప్రకారం దేవుని విశ్వాసులకు బోధించెను. దేవుని భక్తులు, తమ పంట పొలంలోని ధా న్యమును,కానుకలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో యేసు క్రీస్తు విశ్వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో ఎస్సీ కాలనీకి కరెంటు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామప్రజలు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం మండలం పరిధిలోని గుట్ట కింద అప్పాయ పల్లె ఎస్సీ కాలనీలో కరెంటు లేదన్న సమాచారం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దృష్టికి రాగా వెంటనే విద్యుత్ ఏఈ తో మాట్లాడి ఆ కాలనీకి విద్యుత్ తెప్పించినందుకు ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి కి,విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించాలి సిపిఎం డిమాండ్

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా పోరుమామిళ్ల మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసింది. ఈసందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు మాట్లాడుతూ రంగసముద్రం పంచాయతీ పరిధిలోని రహమత్ నగర్ కాలనీ, టీచర్స్ కాలనీ లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కరెంటు బిల్లులు, ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్నులు విపరీతంగా పెరిగిపోయి అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు కూటమి ప్రభుత్వం వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు గౌసియా, మేరీ, బీబీ, రవి, ఓబులమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** వారాంతపు సాంస్కృతిక కార్యక్ర మంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నాట్యాచర్యులు డా. ఆర్. మానస మానస నృత్య కళాకేంద్రం మరియు చందు డ్యాన్స్ స్టూడియో, ధర్మవరం వారి చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహా గణపతిం అంటూ సాగే ఈ పాటతో మొదలై నమో నమో నమ శివాయ, ఆయుధ పూజ కంగువ, ఆ కుర్చీని మడత పెట్టి, రాధిక రాధిక రాధిక రాధిక.. తదితెర పాటలకు కళాకారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకురాలు డా. ఆర్. మానస, మాస్టర్, చంద్ర శేఖర, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్ సాహెబ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి




**కడప ఎడ్యుకేషన్, మెజర్‌న్యూస్ :** కడప నగరంలోని 41వ డివిజన్ (రవీంద్రనగర్)లో హమీద్ గారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో జరిగి, అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు టీ.కె. అఫ్జల్ ఖాన్, నగర సమన్వయకర్త శ్రబండి జకరయ్య, పీసీసీ జనరల్ సెక్రటరీ పి. మహమ్మద్ అలీఖాన్, సత్తార్, సిరాజుద్దీన్, , గౌస్ పీర్, పి.డి.సంజయ్ కాంత తదితరులు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న కడప ఎంపీ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లి జెడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకల్లో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు. ఆదివారం వేంపల్లె కడప రోడ్డులోని మధు రెడ్డి కళ్యాణం మండపం లో వివాహ రిసెప్షన్ వేడుకలు జరిగాయి. పలువురు ప్రముఖులు, వైఎస్ఆర్సిపి నేతలు హాజరై నూతన వధూవరులు సాయి ప్రీతం రెడ్డి, వైష్ణవి రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. ఇందులో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శిలు ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, పూల శ్రీనివాసుల రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘు రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజాద్ భాష, ఆకేపాటి. అమర్నాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వరప్రసాద్, చిన్నప్ప, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి,వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, కసిరెడ్డి ఆది కేశవ రెడ్డి, వైస్సార్సీపీ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ రెడ్డి,మునీర్ భాష, తుషార్ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# గంజాయి స్మగ్లర్లు అరెస్టు

## 1200 గ్రాములు గంజాయి స్వాధీనం - మత్తుకు అలవాటుపడిన మైనర్లను డీఆడిక్షన్ కు తరలింపు

## కడప డీఎస్పీ ఏ.వెంకటేశ్వర్లు



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్:** గంజాయి విక్రయిస్తున్న ఆరు మంది స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు కడప డీఎస్పీ ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు. మరో అదేవిధంగా మత్తుమందు అలవాటు పడిన ఐదు మంది మైనర్లకి కౌన్సిలింగ్ నిర్వహించి డీఆడిక్షన్ సెంటర్ కు తరలించినట్లు డీఎస్పీ చెప్పారు. కడప డీఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి విక్రయిస్తుండగా ముద్దాయిలను అరెస్టు చేసినట్లు తెలిపారు, జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో కడప టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. నాగార్జున, ఎస్ఐలు హుస్సేన్, సిద్దయ్య దొరలూ మాసాపేట గోరీలు సమీపంలో ఆకస్మికంగా తనిఖీలు చేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఆరు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 1200 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిలో కడప నగరానికి చెందిన సల్ల వినోద్, నవనీష్ కుమార్, షేక్ ఖాదర్, మూడే పవన్ కుమార్ నాయక్, షేక్ సమీర్, గోదాన సుదీర్ ఉన్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను జుడిషియల్ రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా పిల్లలు ఈ గంజాయి తీసుకొనుట అలవాటు పడిన యెడల వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు పోలీసు వారికి తెలిపినచో వారిని తిరిగి ఆరోగ్యవంతులుగా తయారు చేయటం కు, అదే విధంగా ఈ చెడు వ్యసనములు నుంచి విముక్తి కలిగించుటకు దోహదపడుతుందని తెలిపారు, నిందితులను పట్టుకోవడంలో చొరవ చూపించిన పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. అలాగే మత్తు కలిగించే నిద్ర మాత్రలకు అలవాటు పడిన మరో ఐదు మంది మైనర్లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో డీఎస్పీ కౌన్సిలింగ్ ఇచ్చి వారిని డిఅడిక్షన్ సెంటర్ కు తరలించారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తులు

## నిహారులో మంచి శిక్షణ వసతి సదుపాయం



**కడప మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో డిడియుజికేవై పథకం ద్వారా సీదప్ సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ ద్వారా జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు 4 నెలల కాలవ్యవధిలో ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్టు ఆ సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బ రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో కంప్యూటర్ హార్డ్వేర్ కు పదవ తరగతి లేదా ఐటిఐ ఉత్తీర్ణత, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కు ఇంటర్ లేదా డిగ్రీ, సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ ఉత్తీర్ణత, జూనియర్ సాఫ్ట్‌వేర్ వెబ్ డెవలపర్ ఇంటర్ ఉత్తీర్ణత, బ్యూటీ థెరపీ పదవ తరగతి ఉత్తీర్ణత కలిగిన వాళ్లు ఈ శిక్షణ కోర్సులకు అర్హులు అని తెలిపారు. అదనంగా బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్పించబడతాయి. శిక్షణ పొందుతున్న సమయంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించబడుతుంది. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం గుర్తించిన సర్టిఫికెట్ అందించబడుతుంది. అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు, మరిన్ని వివరాలకు 9063082227,, 9966448807 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు..

# నేడు పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

## ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ : డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప, మేజర్‌న్యూస్:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (%గ్రా+=ా%) ను ఈ సోమవారం పిజిఆర్ఎస్ హాలులో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు సాధారణంగా సభాభవన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని, ఆ రహదారి కొత్తగా నిర్మించబడుతున్న కారణంగా, ఈ సోమవారం పి.జి.ఆర్.ఎస్ హాలులో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# గాలివాన బీభత్సం నేలకూలిన అరటి చెట్లు

**కడప, మేజర్‌న్యూస్:** వైఎస్సార్‌జిల్లా లింగాల మండలంలో 22వ తుదీ శనివారం రాత్రి వీచిన గాలివాన బీవత్సానికి కోతకు వచ్చిన 832 మంది రైతులకు సంబంధించిన 986 హెక్టార్లలో ఆరటి చెట్లు నేరకొరిగాయి. మండలంలోని తాతిరెడ్డిపల్లి, కోవనూతల, ఎగువపల్లి, వెలిదండ్ల, పెద్దకుడాల, చిన్న కూడాలతోపాటు మరి కొన్ని గ్రామాల్లో రైతులకు సంబంధించిన అరిటిచెట్లు నేల కొరిగాయి. ఆదివారం మండల ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రరెడ్డి, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు గ్రామంలోని రైతులకు సంబంధించిన అరటిచెట్లును పరిశీలించారు. 24వ తేదీ సోమవారం నుంచి ఉద్యానశాఖ అధికారులు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు సంబంధించిన గ్రామాల్లో పర్యటించి నష్ట పరిహారాలను అంచానాలు వేస్తారు.





## ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన సిఐ

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్‌పై ఆటో డ్రైవర్లకు శనివారం సాయంత్రం బద్వేల్ అర్బన్ సి.ఐ రాజగోపాల్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్యాసింజర్లు వాహనాలలో ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచనలు ఆటోకు రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ తప్పకుండా ఉండాలని తెలిపారు అలాగే డ్రైవర్ కు లైసెన్స్ తప్పకుండా ఉండాలని సూచించారు ఆటోను రోడ్ల మధ్యలో ఆపడం ట్రాఫిక్ అంతరాయం కలిగించడం లాంటి పనులు చేస్తే తప్పకుండా ఫైన్ వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు

## రైతులను ఆదుకోవడంలో వైకాపా, టిడిపి దొందూ దొందే

### వేలూరు శ్రీనివాసరెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ రైతులను ఆదుకోవడంలో వైకాపా, టిడిపి దొందూ దొందే అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ రైతులు అష్ట కష్టాలు పడి పండించిన ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదు. కంది,సెనగ, జొన్న, పెసర, మినుము, మిరప, తదితర పంటలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా లభించడం లేదు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవలేదు. తెరచినా నాం కే వాస్తే అన్నట్లున్నాయ్. అన్నదాత సుఖీ భవ పథకం అన్నదాత దుఃఖీ భవ పథకం గా తయారయింది.2024-25 ఆర్థిక సంవత్సరం లో ఒక్క పైసా ఇవ్వలేదు. 2025-26 లో రు 10706 కోట్లు కావలసి వుండగా రు 6300 కోట్లు మాత్రమే కేటాయించడ మయింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరిచి మద్దతు ధర కు పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని.అన్న దాత సుఖీ భవ పథకం క్రింద పెండింగ్ బకాయిలతో కలిపి ప్రతి రైతు ఖాతాలో రు 40000 లు వేయాలని వేలూరు డిమాండ్ చేశారు.

## చలివేంద్రం ప్రారంభం




కలిసపాడు మేజర్ న్యూస్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణంలో ఆదివారం విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు చెముడురి వీరాస్వామి ఆధ్వర్యంలో ఎస్సై గణ మద్దిలేటి, వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మద్దిలేటి మాట్లాడుతూ బాటసారుల దాహర్తి తీర్చేందుకు అవిశ్రాంతంగా సేవ చేస్తున్న వీరాస్వామి సేవలు అభినందనీయని, ఆదర్శమన్నారు. మలి వయసులో కూడా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం గర్వించదగ్గ విషయం అన్నారు. వీరాస్వామి మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి రోజూ 300 లీటర్ల శుద్ధి నీటిని అందుబాటులో ఉంచుతానన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి వెంకటేష్, పెద్దయ్య, శ్రావణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 1 నుండి ఉచిత పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ శిక్షణ తరగతులు

### కరపత్రాలు విడుదల చేసిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గం లోని 10వ తరగతి పరీక్షలు రాసిన గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థుల కొరకు గత 16 సంవత్సరాలు గా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షలకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతుల కరపత్రాలు ఆదివా రం ఉర్దూ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామక్రిష్ణయ్య, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ శేష మహేశ్వరమ్మ,శ్రీదేవి, శైలజ, విజయానందన్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి,సురేష్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతం లలో 10 వ తరగతి పరీక్షలు రాసి, పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వివరాలకు 9866727534 లేదా 7093204537 లకు సంప్రదించగలరు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీనాయన ఆశ్రమంలో కూల్చిన కట్టడాలను ప్రభుత్వమే పునః నిర్మించాలి

కాశినాయన మండలం జ్యోతి క్షేత్రం లో ప్రభుత్వం కూల్చి వేసిన కట్టడాలను ప్రభుత్వమే నిర్మించాలని సిపిఎం డిమాండ్ చేసింది. నేడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, కడప జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాస రెడ్డితో కూడిన సిపిఎం బృందం కాశి నాయన క్షేత్రం లో పర్యటించారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా దశల వారీగా కూల్చివేసిన కట్టడాలను పరిశీలించి, ఆశ్రమ పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ కరువు ప్రాంత రైతుల సహాయంతో మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఆశ్రమ కట్టడాలను నిర్దయగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అటవీశాఖ కూల్చివేశారన్నారు. తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో ఇచ్చిన ఆదేశాలతోనే కూల్చివేసారని ఆశ్రమ పెద్దలు చెబుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల కూల్చిన కట్టడాలను లోకేష్ డబ్బులతో నిర్మిస్తున్నట్లు ప్రచారం చేయడం అభ్యంతరకర మన్నారు. ప్రభుత్వమే కట్టడాలను పునఃనిర్మించి శాశ్వతరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. గత 12 సంవత్సరాలుగా ఆపివేయబడ్డ గర్భగుడి పనులు ప్రారంభానికి అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తోటి మనుసుల ఆకలి తీర్చడానికి రైతులు తాము పండించిన ధాన్యం లో కొంత భాగం ఆశ్రమానికి రాయలసీమ జిల్లాలలోని ప్రజలు ఇవ్వడం ఆనవాయితీగా వుంది. ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న అన్నా క్యాంటిన్, డొక్కా సీతమ్మ భోజనాల కంటే ఎన్నో రెట్లు నాణ్య మైన భోజనం ఇక్కడ అందిస్తున్నారు. వందలాది ఒంటరి మహిళలు ఈ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. సేవాకార్యక్రమా లను ప్రోత్సాహించాల్సిన ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదు. స్వయం ప్రకటిత హిందూ మతరక్షకుడు పవన్ కళ్యాణ్ ఇంతటి దుర్మార్గంపై వారం రోజులుగా స్పందించికపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ మండల కార్యదర్శి యన్. భైరవ ప్రసాద్, బి.మఠం కార్యదర్శి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## ఎగువపల్లి గ్రామంలో గోడ మీద పడి రామచంద్రారెడ్డి మృతి



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామం లో శనివారం మధ్యాహ్నం టైంలో దుబ్బల రామ చంద్రారెడ్డి (69)కుమారుడు భాస్కర్ రెడ్డి కలిసి జెసిపితో ఇండ్లు కూల్చివేస్తుండగా గోడ వెనుక భాగంలో రామచంద్రారెడ్డి ఉండగా ట్రాక్టర్ వెనక్కి కొడుతూ గోడను తగిలి గోడ అతని మీద పడడంతో అతని మీద ఇటుకలు పడి స్పృహ కోల్పోయాడు అని హటావోటీన పులివెందుల హాస్పిటల్కు తరలించారు. అక్కడ కాదు అని డాక్టర్లు తెల పగా అనంతపురం సవేర హాస్పిటల్కు తీసుకు వెళ్లగా అక్కడ డాక్టర్లు పరిశీలించి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారణ చేయగా బాడీని తన గ్రామానికి తీసుకు వచ్చి ఆదివారం అంత్యక్రియలు చేశామన్నారు. అతని భార్య సులోచనమ్మ, కోడలు సునీత,కూతురు కుమారి, ఇంటి పెద్ద చనిపోగా లబోదిబో మంటున్న కుటుంబ సభ్యులు. ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా పట్టుదలతో చదవాలి

### వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి






పోరుమామిళ్ల పట్టణంలోని దేశాయి సినిమా హాల్ నందు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల 12వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తాము అనుకున్న స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఒక స్థాయిలో చూసి గర్వపడేలా చదివే స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు మంచి నడవడిక, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు చేదోడు వాదోడు గా ఉండాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఎంతో కష్టపడి చదివించడం జరుగుతుందని, వారి పిల్లలను ఉన్నత స్థానంలో చూడాలన్నదే తల్లిదండ్రుల కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , కాశినాయన మండల జడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి, కలసపాడు జడ్పిటిసి గురువిరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఇన్చార్జి ప్రకాష్, కళాశాల యాజమాన్యం ఓబుల్ రెడ్డి , పిచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.